ChimataMusic.com

# లలిత ప్రియ కమలం విరిసినది..

**చిత్రం: రుద్రవీణ (1988)**

**పాడినవారు: K J ఏసుదాస్,చిత్ర**

**గీతరచయిత: ??**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

లలిత ప్రియ కమలం విరిసినది..

లలిత ప్రియ కమలం విరిసినది.. కన్నుల కొలనిని.. ఆ ఆ ఆ

ఉదయ రవికిరణం మెరిసినది.. ఊహల జగతిని..ఆ ఆ ఆ

ఉదయ రవికిరణం మెరిసినది!!

అమృత కలశముగా ప్రతినిమిషం..

అమృత కలశముగా ప్రతినిమిషం

కలిమికి దొరకని చెలిమిని కురిసిన అరుదగు వరమిది!!

లలిత ప్రియ కమలం విరిసినది..

**చరణం 1:**

రేయి పవలు కలిపే సూత్రం సాంధ్యరాగం.. కాదా నీలో నాలో పొంగే ప్రణయం..

నేల నింగి కలిపే బంధం ఇంద్రచాపం.. కాదా మన స్నేహం ముడివేసే పరువం..

కలల విరుల వనం.. మన హృదయం

కలల విరుల వనం.. మన హృదయం

వలచిన ఆమని కూరిమి మీరగ చేరిన తరుణం!!

కోటి తలపుల చివురులు తొడిగెను.. తేటి స్వరముల మధువులు చిలికెను

తీపి పలుకుల చిలుకల కిలకిల.. తీగ సొగసుల తొణికిన మిలమిల

పాడుతున్నది ఎదమురళి, రాగఝురి తరగల మృదురవళి

తూగుతున్నది మరులవనీ లేత విరి కులుకుల నటనగని

వేల మధుమాసముల పూల దరహాసముల మనసులు మురిసెను!!

లలిత ప్రియ కమలం విరిసినది.. కన్నుల కొలనిని.. ఆ ఆ ఆ

ఉదయ రవికిరణం మెరిసినది!!

__చరణం 2:__

కోరే కోవెల ద్వారం నీవై చేరుకోగ.. కాదా నీకై మ్రోగే ప్రాణం ప్రణవం..

తీసే శ్వాసే ధూపం చూసే చూపే దీపం.. కాదా మమకారం నీ పూజా కుసుమం..

మనసు హిమగిరిగా మారినది..

మనసు హిమగిరిగా మారినది..

కలసిన మమతల స్వరజతి పశుపతి పదగతి కాగా!!

మేని మలుపుల చెలువపు గమనము.. వీణపలికిన బిలిబిలి గమకము

కాలి మువ్వగ నిలిచెను కాలము.. పూల పవనము వేసెను తాళము

గేయమైనది తొలి ప్రాయం.. రాయమని మాయని మధుకావ్యం
స్వాగచించెను ప్రేమ పథం.. సాగినది ఇరువురి బ్రతుకురథం
కోరికల తారకల సీమలకు చేరుకొనె వడి వడి పరువిడి!!

ఉదయ రవికిరణం మెరిసినది.. ఊహల జగతిని.. ఆ ఆ ఆ
లలిత ప్రియ కమలం విరిసినది.. కన్నుల కొలనిని.. ఆ ఆ ఆ

లలిత ప్రియ కమలం విరిసినదీ!!